సోదరులారా అందరిఖీ..

రక్షాబంధన్‌ను గురువారం జరుపుకోవాలని పండితులు చెప్పడంతో బుధవారం సందడి నెలకొంది. అడుగడుగునా రాఖీ స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా కొనేందుకు మహిళలు, యువతులు బారులుదీరారు. తమ సోదరులకు రాఖీ కట్టేందుకు పలు రకాల డిజైన్లలో ఉన్న రాఖీలను కొనుగోలు చేశారు. ఒక్క రాఖీలే కాకుండా మిఠాయి దుకాణాలు కూడా కిక్కిరిసిపోయాయి. సాయంత్రం సమయంలో ఎటు చూసినా షాపింగ్ సందడే కనిపించింది. కాగా, పలు విద్యాలయాల్లో బాలురకు బాలికలతో రాఖీలు కట్టించి వేడుకలు నిర్వహించారు. –సాక్షి నెట్‌వర్క్


ఓ దుకాణంలో ఏర్పాటు చేసిన రాఖీలు కొనుగోలు చేస్తున్న యువతులు


నేలకొండపల్లి: రాఖీ దుకాణాల వద్ద సందడి


ఖమ్మంగాంధీచౌక్: కమాన్‌బజార్‌లో రాఖీలు కొనుగోలు చేస్తున్న యువతులు


ఖమ్మం సహకారనగర్: అరవింద హైస్కూల్‌లో రాఖీ వేడుకలు..


ఖమ్మం సహకారనగర్: అభ్యసన స్కూల్‌లో రాఖీ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


ఖమ్మం సహకారనగర్: టైనిటాట్స్‌లో రాఖీ కడుతున్న బాలికలు

కలెక్టర్‌కు..


కలెక్టర్‌కు రాఖీ కడుతున్న సరళ


కలెక్టర్‌కు రాఖీ కడుతున్న రెండో ఏఎన్‌ఎంలు

ఖమ్మం మామిళ్లగూడెం/ఖమ్మంమయూరిసెంటర్: జిల్లా వ్యాప్తంగా విద్యార్థినులతో పాటు మహిళలకు రక్షణ కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ గర్ల్స్ స్టూడెంట్స్ జిల్లా సహాయ కార్యదర్శి సరళ, ఏఐటీయూసీ ఆధ్వర్యాన తమ సమస్యలను పరిష్కరించాలని, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఐడీఓసీ వద్ద ధర్నా చేస్తున్న రెండో ఏఎన్‌ఎంలు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. కాగా, ఏఎన్‌ఎంల ధర్నాకు వైఎస్సార్‌టీపీ ఖమ్మం అసెంబ్లీ కోఆర్డినేటర్ తుంపాల కృష్ణమోహన్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సీఎస్‌సీసీ నాయకురాలు సంగీత, జిల్లా కమిటీ సభ్యురాలు నవ్య, నాయకురాలు అంజలి, భార్గవి, షరీఫ్, వెంకటలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర రెండో ఏఎన్‌ఎంల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సీహెచ్.విజయకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం నాగేశ్వరమ్మ, రాష్ట్ర నాయకురాలు ఎం.లలిత కుమారి, జిల్లా నాయకురాలు కె.రాజేశ్వరి, రజిని, సునీత, కవిత, తదితరులు పాల్గొన్నారు.


ఖమ్మంగాంధీచౌక్: స్వీట్లు, పూల కొనుగోళ్లు


చమ్కీ రాఖీలు

క్లుప్తంగా

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మండలంలో మృతి చెందిన కుటుంబాలకు పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని గణేశ్వరంలో దుంప సోమమ్మ, యాస రాధమ్మ కుటుంబాలకు బుధవారం రూ.5వేల చొప్పున అందజేసి కుటుంబీకులను పరామర్శించారు. నాయకులు యాస రామారావు, జోగు గోవర్ధన్, కనగంటి హన్మంతరావు, దుంప రవి, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ 300 యూనిట్లకు పెంచాలి

ఖమ్మంరూరల్: దళిత కాలనీలకు ప్రభుత్వం ఇస్తున్న 100 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను 300 యూనిట్ల వరకు పెంచాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని చింతపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత బకాయిలను రద్దు చేయాలని, తెలంగాణలో రజకులు, నాయీ బ్రాహ్మణులకు ఇచ్చే విధంగా దళితులకు కూడా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎ.వరకుమార్, ఉపేందర్, ఉమా, నాగమణి, వీరభద్రం, సుగుణమ్మ, నరేందర్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిటాల జయంతి

ఖమ్మంఅర్బన్: జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి హరీష్ ఆధ్వర్యాన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, నున్న నవీన్, కూచిపూడి జై, నల్లమల రంజిత్, పృథ్వీ, వెంకన్న, చింతనిప్పు నాగేశ్వరరావు, పాలడుగు కృష్ణప్రసాద్, బైరు అప్పారావు, కొల్లుపూర్ణ, జ్యోతిబసు, వీరభద్రం, పాల్గొన్నారు.

రాయలకు టికెట్ ఇవ్వాలి

నేలకొండపల్లి: పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ప్రజల మధ్యే ఉంటున్న టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావుకు పాలేరులో టికెట్ ఇవ్వాలని బీసీ సెల్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, అధిష్టానం సానుకూలంగా స్పందించాలని కోరారు.

కుట్టుమిషన్లు పంపిణీ


పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్త

ఖమ్మంమామిళ్లగూడెం: నగరంలోని అర్హులైన పేదలకు జిల్లా జమియత్ ఉలమా ఆధ్వర్యాన బుధవారం 70 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు మౌలానా ముహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మీ అధ్యక్షత నిర్వహించారు. అలాగే, స్వయం ఉపాధి కల్పించేందుకు అర్హులైన 10 మందికి పానీపూరీ బండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చెరువు బజార్‌లోని మదర్సా ఇస్లామియా ఇమ్దాద్ ఉలూమ్‌లో నిర్వహించారు. నగరానికి చెందిన విద్యావేత్త ముహమ్మద్ అసద్ మాట్లాడుతూ.. అర్హులను స్వయం సమృద్ధిగా మార్చేందుకు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

వైఎస్సార్‌టీపీ నివాళి

తిరుమలాయపాలెం: వైఎస్సార్‌టీపీ మండల ఉపాధ్యక్షుడు ఆలేటి రాములు తల్లి ఆలేటి నర్సమ్మ బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో వైఎస్సార్‌టీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు బోడ పాల్‌రాజు, పార్టీ జిల్లా కార్యదర్శి కొత్త బాలాజీరావు, మండల అధ్యక్షుడు వాలూరి సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, గడ్డం కృష్ణ, తదితరులు నర్సమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అభివృద్ధి పనుల పరిశీలన

తిరుమలాయపాలెం: మండలంలోని ఏలువారిగూడెంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపీపీ బోడ మంగీలాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రం ప్రహరీ గోడ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పల్లెల స్వరూపాలు పూర్తిగా మారిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరం దేవేందర్‌రెడ్డి ఉపసర్పంచ్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మంత్రి పువ్వాడ తదితరులు

ఖమ్మం లీగల్: తాళ్లూరి సుహాస్ మెమోరియల్ ట్రస్ట్, ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన అక్టోబర్‌లో జరగనున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. నగరంలోని వీడీవోస్ కాలనీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దిరిశాల కృష్ణారావు, మన్నేపల్లి బసవయ్యతో పాటు పొట్ల శ్రీకాంత్, పసుపులేటి శ్రీనివాస్, కిషోర్, ప్రసన్న, స్వామి గౌడ్, ఎక్కిరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో 23వ డివిజన్‌లోని కమ్యూనిటీ హాల్‌లో పువ్వాడ ఫౌండేషన్, మమత ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి అజయ్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు కంటి, దంత, షుగర్, బీపీ, గర్భ, చర్మ సంబంధిత వ్యాధులతో పాటు వివిధ సాధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ మక్బూల్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, నాయకులు జీఎల్ నర్సింహారావు, జయప్రకాశ్, సలీమ్, జమాల్ తదితరులు ఉన్నారు.

తుమ్మలతో అనుచరుల భేటీ


తుమ్మలతో భేటీ అయిన అనుచరులు

కూసుమంచి: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధవారం మండలానికి చెందిన పలువురు అనుచరులు, అభిమానులు గండుగులపల్లిలోని ఆయన స్వగృహంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించాక.. మీ కోసం పాలేరులో కచ్చితంగా పోటీచేస్తానని తుమ్మల కోరగా.. తాము కూడా తుమ్మల వెంటే నడుస్తామని నాయకులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాగా, మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనుచరులు జూకూరి గోపాలరావు, ఎడవెల్లి ముత్తయ్య, జొన్నలగడ్డ రవికుమార్, లోడిగ వెంకన్న యాదవ్, మాదాసు ఉపేందర్, బొల్లంపల్లి సుధాకర్‌రెడ్డి, గుండా దామోదర్‌రెడ్డి, మల్లీడు సత్యనారాయణతో పాటు కాంగ్రెస్‌కు చెందిన సర్పంచ్ నెల్లూరి ఖాదర్ బాబు, బానూనాయక్, వాచేపల్లి శేషిరెడ్డి, బానోత్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

'హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్'లో పింక్ డే

ఖమ్మంరూరల్: మండలంలోని రాజీవ్‌గృహకల్పలో గల హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో బుధవారం పింక్ డే వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పి. రవిమారుత్ తెలిపారు. రంగులు ప్రకృతి చిరునవ్వులకు చిహ్నాలని, అందులో పింక్ రంగు ఉత్సాహం, శక్తిని సూచిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, క్రాఫ్ట్, నృత్య పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి, ఎం.పీ.రాజన్, ప్రధానోపాధ్యాయులు ప్రీతి, చందన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొలువుల కోసం కొట్లాడితే కొడతారా..?

ఖమ్మంమయూరిసెంటర్: టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరిన అభ్యర్థులపై లాఠీచార్జ్ చేస్తారా..? అసెంబ్లీలో ఇచ్చిన హామీ కూడా నిలబెట్టుకోరా? అని పీడీఎస్‌యూ, పీవైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు వెంకటేష్, రాకేష్‌లు మండిపడ్డారు. టీచర్ అభ్యర్థులపై కేసీఆర్ ప్రభుత్వం లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ.. పీడీఎస్‌యూ, పీవైఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన మంగళవారం జిల్లా గ్రంథాలయం నుంచి మయూరిసెంటర్ వరకు పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడారు. నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు కరుణ్, శ్రీకాంత్, లాల్ పాషా సాజిత్, నిరుద్యోగులు సతీష్, నారాయణ, రత్నాకర్, ఉష, అనూష, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహించాలి..

ఖమ్మం మామిళ్లగూడెం: ఉపాధ్యాయ పోస్టులకు మెగా డీఎస్సీ నిర్వహించి నియామకాలు చేపట్టాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా నాయకులు చందూలాల్, ప్రదీప్, నరేష్, గోపి, ఉమ, మహేష్, హరికాంత్ తదితరులు పాల్గొన్నారు.

సాగు-బాగుపై ఏఈఓలకు శిక్షణ


మాట్లాడుతున్న ఏడీఏ విజయచంద్ర

కూసుమంచి: వ్యవసాయ శాఖ సహకారంతో డిజిటల్ గ్రీన్ సంస్థ ఆధ్వర్యాన చేపట్టిన సాగు-బాగు ప్రాజెక్టులో భాగంగా కూసుమంచి, తిరుమలాయపాలెం,ఖమ్మంరూరల్ మండలాలకు చెందిన ఏఈఓలకు బుధవారం కూసుమంచిలోని రైతు వేదికలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర మాట్లాడుతూ.. ఏఈఓలు ప్రతి నిత్యం రైతుల వద్దకు వెళ్లి ఎలా వ్యవహరించాలి, వారికి సాగుపై ఎలా అవగాహన కల్పించాలి అనేది ఈ శిక్షణ ద్వారా నేర్చుకోవచ్చునని అన్నారు. రైతులు లాభదాయకంగా పంటల సాగు చేపట్టే విధానమే సాగుబాగు ప్రాజెక్టు ఉద్దేశమన్నారు. డిజిటల్ గ్రీన్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ యశోద ఏఈఓలకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓలు వాణి, నాగేశ్వరరావు, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల అరెస్ట్

కూసుమంచి: బీఎస్పీ ఆధ్వర్యాన చేపట్టిన చలో సూర్యాపేట కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న బీఎస్పీ నాయకులను బుధవారం కూసుమంచి పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ అరెస్ట్‌ను పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా కార్యదర్శి బుర్రా ఉపేందర్, మహిళా కన్వీనర్ ఉప్పల మంజుల, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో, మండల అధ్యక్షుడు దుంపల సాయిచరణ్ ఉన్నారు.

వైభవంగా దేవతా విగ్రహాల ప్రతిష్ఠ


శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురం శివారు చినతండాలో ఈదుల చెరువుకట్టపై బుధవారం ముత్యాలమ్మతల్లి, పోతురాజుల విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం.. అమ్మవారిని మంగళవాయిద్యాలతో తీసుకొచ్చి మంత్రాభిషేకములు, మొమాలు, వాస్తు పూజ, బింబశుద్ధి, రత్న న్యాసం, దాతున్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కోచైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా పొంగులేటిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు దండి సురేష్, బానోత్ రాంకోటి, నందిపాటి బ్రహ్మచారి, ఎండీ. మౌలానా, ఎం.బేబీ స్వర్ణకుమారి, సూదగాని ఉపేందర్, ఎ. అశోక్‌నాయక్, ఆంజనేయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం..

ఖమ్మం మామిళ్లగూడెం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం, ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన సంఘం అధ్యక్షుడిగా నియమితులైన పోతగాని రమణకుమార్‌కు ఖమ్మంలోని ముస్తఫానగర్‌లో బీసీ యువజన విభాగం ఆధ్వర్యాన బుధవారం శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోడికంటి నాగేశ్వరావు, జారాల శ్రీనివాస్, కోడి నాగేశ్వరావు, శ్రీలత, నాగేందర్, కృష్ణమోహన్, కృష్ణ, నాగేశ్వరావు, రాజు, సూర శ్రీను, అజయ్‌కుమార్, తిరుమల నరేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

టీహెచ్‌డబ్ల్యూవోస్ ఫోరం అధ్యక్షుడికి సన్మానం


రుక్మారావును సన్మానిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ సంక్షేమ వసతిగృహ అధికారుల ఫోరం అధ్యక్షుడు, ఎస్సీ బాలుర బీ వసతిగృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావును ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యాన బుధవారం శాలువాతో సత్కరించారు. సంక్షేమ అధికారుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా ఆయనను అభినందిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం బాధ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు బి.వినోద్, ప్రచార కార్యదర్శి బి.రమేష్, ఈసీ సభ్యులు సీహెచ్. ఇందిరా, ఎన్.రత్నకుమారి, రవి, అనిల్, ఎస్‌కె.హజారుద్దీన్, ఎస్.తిరుపతిరావు, ఈ.చలపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణ కరువైన పార్టీ కాంగ్రెస్

ఖమ్మంమయూరిసెంటర్: ఇప్పటికే కాంగ్రెస్ ప్రజాదరణ కోల్పోయి ఉందని, అనవసరం అయిన విషయంలో భార్య, భర్తలు చేస్తున్న రాద్ధాంతంతో ఆ పార్టీ కనుమరుగు అయ్యే పరిస్థితి ఉందని నగర మేయర్ పునుకొల్లు నీరజ, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజులు అన్నారు. బుధవారం నగరంలోని మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహిళా కార్పొరేటర్‌గా ఉన్న మంజుల వ్యక్తిగత కారణాలతో మంత్రి పువ్వాడను విమర్శించేందుకు ఏ సమస్య లేకున్నా రోడ్డు వెడల్పు పేరుతో ఆందోళన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు ఉంటే వాటిపై పోరాడాలని, అభివృద్ధికి నిధులు కావాలంటే కమిషనర్‌ను, మేయర్‌ను అడిగి మంజూరు చేయించుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, సిటీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అశ్రిఫ్, పైడిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేయర్ నీరజ

ఫుట్‌పాత్ నిర్మాణానికి శంకుస్థాపన..

నగరంలోని 41వ డివిజన్‌లో జెడ్పీసెంటర్, వైరారోడ్ ప్రాంతాల్లో కిలోమీటర్ పొడవున నూతనంగా నిర్మించనున్న ఫుట్‌పాత్ నిర్మాణానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం లకారం ట్యాంక్‌బండ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్కును మున్సిపల్ అధికారులతో కలిసి మేయర్ సందర్శించి పలు సూచనలు చేశారు. కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, సీనియర్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, డీఈ స్వరూపరాణి, కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీఆర్‌ఎస్

ఖమ్మం సహకారనగర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్‌చౌదరి, 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ ఆరోపించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. నగరంలోని 54వ డివిజన్‌లోని సీసీ రోడ్ల నిర్మాణంలో అధికార పార్టీకి సంబంధించిన కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తూ రోడ్డు పరిమాణం తగ్గిస్తున్నారని ఆరోపించారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో నాణ్యతతో కూడిన 30 అడుగుల రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు వ్యవహరించిన తీరును తప్పుపట్టారు.


మాట్లాడుతున్న పువ్వాళ్ల దుర్గాప్రసాద్

అదే విధంగా మహిళా కమిషన్‌కు, మానవ హక్కులకు ఫిర్యాదు చేయనున్నామని పేర్కొన్నారు. రహదారి నిర్మాణంపై మహిళ కార్పొరేటర్ అర్ధరాత్రి వరకు పోరాడినా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించకపోవటం దారుణమన్నారు. విలేఖరుల సమావేశంలో కేఎంసీ కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, రఫీదాబేగం, మలీదు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి..

నేలకొండపల్లి: కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం, అభివృద్ధి జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలేరులో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని, అందుకు ప్రతీ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుంబూరు దయాకర్‌రెడ్డి, నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, సొసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు, మాజీ ఎంపీటీసీలు ఎం.రామకృష్ణ, చిలకల సీతారావమ్మ, చిదుముల జాన్‌రెడ్డి, వాకా శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న ఆర్‌ఓ రాజేశ్వరి

ఖమ్మంరూరల్: ఏఈఆర్‌ఓలు ఓటింగ్ జరిగే పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలపై పరిశీలన చేయాలని పాలేరు నియోజకవర్గం ఎన్నికల అధికారిణి(ఆర్‌ఓ) రాజేశ్వరి తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఖమ్మంరూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి తహసీల్దార్లు, ఎంఈఓలతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆయా పాఠశాలలను గుర్తించి, సౌకర్యాలు కలిచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పెద తండాలో గల ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినులకు ఓటరు హక్కు నమోదుపై జరిగిన అవగాహనా సదస్సుల్లో ఆర్‌ఓ మాట్లాడారు. తహసీల్దార్లు పీ.వీ.రామకృష్ణ, రాంప్రసాద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చెల్లింపు


రైతులకు నగదు అందిస్తున్న చైర్మన్

ఖమ్మంఅర్బన్: నగరంలోని 12వ డివిజన్‌లోని టేకులపల్లి ది ఆంధ్రా బ్యాంక్ కర్షక సేవా సహకార సంఘంలో వ్యవసాయ అప్పు తీసుకొని రుణమాఫీ పొందిన 57 మంది రైతులకు బుధవారం సంఘం చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి రూ.38 లక్షలనునగదు రూపంలో రైతులకు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీకి సంబంధించి మొదట విడతగా 901 మంది రైతులకు రూ.5.08 కోట్లు సంఘంలో జమ అయినట్లు చైర్మన్ తెలిపారు. ఇప్పటి వరకు 430 మంది రైతులకు రూ.1.96 కోట్లు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌కుమార్, కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్‌వీ ప్రసాద్, కిషోర్, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.